


17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 23 నవంబర్ 2023 | పేజీలు 11

# రాష్ట్రపతికి ఘనస్వాగతం


ద్రౌపది ముర్మూ కు అధికారులు- ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

శ్రీ సత్య సాయిబాబా 98వ జయంతి వేడుకలలో భాగంగా బుధవారం జరిగిన సత్య సాయి యూనివర్సిటీ స్నాత కోస్తవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత రాష్ట్రపతి ఒరిస్సా నుంచి ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయంకు భారత రాష్ట్రపతి 2.40 గంటలకు విచ్చేశారు. ప్రశాంతి విమానాశ్రయం నందు రాష్ట్రపతి ద్రౌపది మర్ముకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నాజీర్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, సత్య సాయి ట్రస్టు ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, అడిషనల్ డీజీపీ లాండ్ ఆర్డర్ శంకబ్రారత, సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, హిందూ పురం ఎంపీ గోరంట్ల మాధవ్, పుట్టపర్తి, ధర్మవరం, మడకశిర ఎమ్మెల్యేలు శ్రీధర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, తిప్పే స్వామి తో పాటు ఎమ్మెల్సీ మంగమ్మ, భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్ ,జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, తదితరులు స్వాగతం పలికారు.

ప్రశాంతి నిలయంలో కార్యక్రమం ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది మూర్మూ సాయంత్రం 4:50 గంటలకు సత్య సాయి విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడినుంచి విమానం ద్వారా ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రపతికి తిరుగు ప్రయాణంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ తో పాటు మంత్రి ఉషశ్రీ చరణ్, సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.












## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలోని శాంతి కార్యాలయంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో పరీక్షలు 250మందికి నిర్వహించగా అందులో ఆపరేషన్ కోసం 92 మందిని ఎంపిక చేశారు. అనంతరం లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ఉంటామన్నారు. అంతేగాక డాక్టర్ వృత్తిలో ఉండి లైన్స్ క్లబ్ ఉండటం మా పూర్వజన్మ సుకృతం ఎందుకంటే గత కొన్ని సంవత్సరాల నుండి చాలామంది నిరుపేదలకు ఉచిత వైద్యం చేస్తూ ఇచ్చిన వారు కూడా భోజన వసతి కల్పించడం చాలా సంతోషంగా ఉంది. మానవ జీవితంలో కంటి చూపు లేకపోతే మానవ జన్మ ఉందా మనము ఏ పని చేయాలి ముందుకెళ్లాలన్నా ఏ వృత్తిలో ఉన్న కంటి చూపు ఉంటే అందరికీ ఉపయోగపడతాం. ఈ లైన్స్ నెంబర్ గా ఉండి ఎంతోమందికి సేవ చేస్తున్నాము. రాబోయే రోజుల్లో కూడా ప్రజల కోసం సేవ చేయడానికి ముందుగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్స్ హిమబిందు, మురళి, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామంలోని సరస్వతి విద్యా మందిరంలో బుధవారం రైతులకు కోరమం డల్ సంస్థ వారు అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఇందుకు ముఖ్య అతిథిగా కోరమం డల్ సైంటిస్ట్ సుబ్రమణ్యం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు సేంద్ర ఎరువుల్ని ఉపయోగించాలని అప్పుడే పంట దిగుబడి అధికంగా ఉంటుందని రైతులకు తెలిపారు. అంతేకాక ప్రతి ఒక్కరు వ్యవసాయ అధికారులు తెలిపే పద్ధతిలో పాటించాలని ఆయన సూచించారు. ఇందుకు ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ రైతులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి కాలనీకి త్రాగునీటి సరఫరా

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయస్వామి కాలనీకి గత పది రోజులుగా త్రాగునీటి సరఫరా లేకపోవడంతో మంగళవారం కాలనీ మహిళలు కార్యాలయం ముట్టడి చేసిన సంగతి విధితమే. అయితే బుధవారం పంచాయతీ అధికారులు, నాయకులు కాలనీకి వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేశారు. ఈవో ఎర్రి స్వామి మాట్లాడుతూ ఈ కాలనీకి సంబంధించిన త్రాగునీటి మోటారు వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని అందువలన కాలనీకి త్రాగునీటి అంతరాయం ఏర్పడిందని ఆయన తెలిపారు. త్వరలోనే కొత్త మోటర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు.

## నల్లదాసరపల్లి గ్రామంలో "భవిష్యత్తుకు గ్యారంటీ"

**గుంతకల్లు, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ అనంతపూర్ పార్లమెం ట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిం దు గుంతకల్లు మండలం లోని నల్లదాసారపల్లి గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ, చాగంటి గోవిందరాజులు, జానకి, రాధా, నారాయణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.





## చంద్రబాబుకు బెయిల్ రావడం సమర్థనీయం

### శ్రీవారి చెంత మొక్కులు తీర్చుకున్న తెదేపా నాయకులు రాధాకృష్ణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నైపుణ్య అభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం సమర్థనీయమని, ఇది తెలుగు ప్రజల విజయమని తెదేపా నాయకులు రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇటీవల బెయిల్ రావడంతో తెదేపా నాయకులు రాధాకృష్ణ బుధవారం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి, శ్రీవారి చెంత ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు చంద్రబాబు నామ గోత్రాలపై విశిష్ట పూజలు జరిపారు. అనంతరం పార్టీ శ్రేణులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి తెదేపా నాయకులు రాధాకృష్ణ ఆలయ తూర్పు ద్వార గోపురం వద్ద 101 టెంకాయలు కొట్టి తన మొక్కులు నెరవేర్చుకున్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నైపుణ్య అభివృద్ధి సమస్త కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారు అన్న సిఐడి అభియోగాలకు ఎక్కడ సాక్షాధారాలు లేవని న్యాయమూర్తి వెల్లడించడం శుభ పరిణామం అన్నారు. వైకాపా ప్రభుత్వ కురుక్షేత్ర యుద్ధంలో ధర్మమే గెలిచిందని, వచ్చే ఎన్నికల్లో తెదేపా ప్రభంజనం తప్పదని, చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేకుండా అత్యంత దుర్మార్గంగా జగన్ సర్కార్ చంద్రబాబును కేవలం కక్షపూరితంగా అరెస్టు చేసిందన్న వాదన ఈరోజు నిజమైందని గుర్తు చేశారు. వైయస్ జగన్ కు వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మోపిడి రాజగోపాల్, వెంకటేశులు, వన్నూరు స్వామి, హనుమంతు, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దోమల వ్యాప్తి నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, గ్రామస్తులు ఇంటితోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు అవగాహన అవసరమని వైద్యాధికారి డాక్టర్ పావని అవగాహన కల్పించారు. బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాలలో వైద్యాధికారి ఆరోగ్య సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల వ్యాప్తి ద్వారా సంక్రమించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదుడు వాపు లాంటి వ్యాధులు పట్ల ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పించారు. యాంటీ లార్వా నివారణ చర్యలను వారికి వివరించారు. మురికి నీరు ప్రవాహానికి అడ్డుగా చెత్తాచెదారం వేయరాదని సూచించారు. విష జ్వరాలు ప్రబలకుండా నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ముద్రించిన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ లో భాగంగా కరపత్రాలను పంపిణీ చేశారు. దోమల వ్యాప్తి అరికట్టేందుకు మురికి నీటి నిలువలు ఉన్న ప్రాంతాల్లో అబ్బేట్టు ద్రావణాన్ని చల్లించారు. మురికి నీరు ఉన్న ప్రాంతాల్లో వేస్ట్ ఆయిల్ వేయించా రు. గ్రామ సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్బాషా ఆధ్వర్యంలో ఇంటి పరిసరాల్లో ఉన్న అనవసరమైన నీటి తొట్టెలు, టైర్లు, టెంకాయ చిప్పలు, వినియోగం లేని డబ్బాలతో పాటు వ్యర్థ పదార్థాలను తొలగించారు. గ్రామంలోని పలు వీధుల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ జి. శేఖర్, ఆరోగ్య కార్యకర్త ముకుంద, ఎం ఎల్ హెచ్ పి లు భవాని, భారతి, ఏఎన్ఎం చాముండేశ్వరి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవారికి మంచి చేయాలన్నదే సీఎం జగన్ ఆలోచన

### అందుకే రాష్ట్రానికి జగన్ మరోసారి సీఎం కావాలి

### వైఎస్ఆర్సిపి నాయకులు పెద్దన్న, మచ్చన్న



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదవారికి మంచి చేయాలనే ఆలోచన ఉన్న ముఖ్యమంత్రి జగన్ అని అందుకే మళ్ళీ సీఎంగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల ఎంపీపీ పెద్దన్న కన్వీనర్ మచ్చన్న అన్నారు. మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ పుష్పవతి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జెబిసి నాయకులు శ్రీనివాసులు, మరియు దుద్దేకుంట రామాంజనేయులు, అంకంపల్లి సర్పంచ్ రుద్రానంద, అంకంపల్లి ఎంపీటీసీ భర్త శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాజగోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వైయస్సార్ పార్టీ జెండా దిమ్మను ప్రారంభించి జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేసిన అభివృద్ధికి సంబంధించిన వివరాలు ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డు ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించారని గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో వాగ్దానంలో చేసిన ఒకటి కూడా అమలు పరచలేదని తమ నాయకుడు జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాడన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మందికి నాణ్యమైన వైద్యాన్ని అందించారన్నారు 2800కు పైగా జబ్బులకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యశాలలో చికిత్సలు అమలు చేసిన ఘనత భారతదేశంలో ఒక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కే సాధ్యమైంది అన్నారు. మరల ఇలాంటి సంక్షేమ పథకాలు రావాలం టే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నుకుందాం అన్నారు. అదేవిధంగా ఉరవకొండ నియోజకవర్గం నుండి విశ్వేశ్వర రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మంత్రిగా చూద్దామన్నారు. తగ్గుపర్తి గ్రామంలో 38 సంక్షేమ పథకాలు కింద 14 కోట్లు మంజూరయ్యి అని నేరుగా వారి ఖాతాలో వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఆర్ డి మాధవరెడ్డి, సెక్రెటరీ మమత, నాయకులు రామాంజనేయులు, మల్లికార్జున, ఎర్రి స్వామి, బాబు రెడ్డి, నరేంద్ర, ధనుంజయ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని హింసించిన వారిని కఠినంగా శిక్షించాలి

### జిల్లా ఎస్పీని కోరిన నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరంలోని తమ నివాసంలో పనిచేస్తున్న ముస్లిం బాలికను దారుణంగా వేదింపులతో శరీరం పుండు అయ్యేలా గాయపరచిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులపై కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం జిల్లా ఎస్పీ కేకేవన్ అన్బురాజన్ ను బుధవారం నగర మేయర్ కోరారు. నగర మేయర్ మహమ్మద్ వసీం జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ లతో కలసి జిల్లా ఎస్పీ కెకేఎన్ అన్బురాజన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారిని తాము స్వయంగా పరామర్శించామని ఇప్పటికీ జరిగిన సంఘటనపై చిన్నారి భయాందోళనతో ఉందని తల్లిని తప్ప ఎవరిని దగ్గరికి కూడా రానివ్వడం లేదని ఎస్పీకి వివరించారు. ఈ సంఘటనలో బాధ్యులైన వారి పై మాత్రమే కేసు నమోదు చేశారని ప్రచారం జరుగుతోందని భర్త పై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపి కేసు నమోదు చేయాలని చిన్నారిపై జరిగిన సంఘటనను మానవీయ కోణంలో చూడాలని ఎస్పీని మేయర్ వసీం కోరారు. దీనిపై ఎస్పీ కూడా సానుకూలంగా స్పందించారని గురువారం పూర్తిస్థాయిలో ఈ సంఘటనకు సంబంధించి సమాచారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్, కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్, వైసిపి నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## డెత్ ,డబుల్ ఓట్ల తొలగింపులో జాప్యం చేస్తే చర్యలు తప్పవు

రాయదుర్గం టౌన్ న్యూస్ : ఓటర్ లిస్టులో దత్తులు డబుల్ ఎంట్రీలు డూప్లికేట్ లు



తొలగించుటలో జపం చేస్తే చర్యలు తప్పవని ఆర్ వో కరుణ కుమారి అధికారులను హెచ్చరించారు. రాయదుర్గం మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం వైఎస్ఆర్సిపి జనసేన ఆమ్ ఆద్మీ తదితర పార్టీ నాయకులతో ఆమె సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన వారంలో మనం సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని మండల తాసిల్దారులు క్లేమ్ లో వెంటనే పరిష్కరించాలని సూచించినట్లు చెప్పారు. ఈ వారంలో ఎవరు ఎన్ని ఫ్లైమ్లు పరిష్కరించారు అందరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు కూడా సహకరించి మంచి ఓటరు జాబితా సిద్ధం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అన్ని మండలాల తాసిల్దారులతో విడివిడిగా ఒక్కొక్కరితో వచ్చిన దరఖాస్తులు ఎన్ని ఎన్ని పరిష్కరించారు ఎందుకు పరిష్కరించలేకపోయారు వారితో మాట్లాడారు. వీలైనంత త్వరగా వచ్చిన క్లైమ్లను వెంటనే పరిష్కరించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఓబులేసు బ్రహ్మయ్య రజాకోలి డిప్యూటీ తాసిల్దారులు రెవెన్యూ కార్యాలయపు సిబ్బంది తెలుగుదేశం ఆమ్ ఆద్మీ సిపిఐ సిపిఎం జనసేన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జిందాల్ సా ఫ్యాక్టరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం గౌతమి

బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలోని హరే సముద్రం గ్రామం వద్దనున్న జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ ఎం గౌతమి పరిశీలించారు. బుధవారం జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీలోని పవర్ ప్లాంట్, బ్లాస్ట్ పర్మస్, డిటి ప్లాంట్, తదితర విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ శ్రీనివాసులు, జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ సౌమ్య జ్యోతిసర్మస్, డిఐ హెడ్ సుబ్రమణ్యం, హెచ్ఆర్ లు రాజ్ కుమార్ మెహతా, శుభాని, తదితరులు పాల్గొన్నారు.



## బూదివర్తిలో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదివర్తిలో నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు బుధవారం బూదవర్తి గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి భవిష్యత్తు గ్యారెంటీవిషయాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బూదవర్తి గ్రామంలో పొలాలకు వెళ్లే దారి అధ్వానంగా ఉండడంతో రైతులు పొలాల్లోకి పోలేకపోతున్నారని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ఈ రోడ్డుకి మట్టి గాని వేయలేదని, అలాగే బెలుగుప్ప గ్రామంలో గుండ్లపల్లి రోడ్లో సిమెంట్ రోడ్ అధ్వానంగా తయారైందని ఇంతవరకు సీసీ రోడ్డులు వేయలేదని, ఈ రోడ్ల నీళ్లు నిలువ ఉండడంతో ప్రయాణించాలంటే భయంగా ఉందని తెలిపారు. నాలుగు నెలలో ఎన్నికలు వస్తున్నాయని, ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు వేసి అభివృద్ధి చేస్తామని అందులో భాగంగా మా ప్రభుత్వంలో తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచ్చితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం పేదలకు సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, ప్రవీణ్ నాయక్, బూదివర్తి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెన్నహోబిలంలో నాద నీరాజనం... అన్నమయ్య సంకీర్తనలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ధర్మ ప్రచార వారోత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. బుధవారం నాలుగో రోజు ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యుల పర్యవేక్షణలో నిర్వహించిన నాదనీరాజనం అన్నమయ్య సంకీర్తనలు భక్త జనాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ రాష్ట్రమంత్రి వర్యులు కొట్టు సత్యనారాయణ సూచనలు, సలహాలతో దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో సనాతన హిందూ ధర్మ పరిరక్షనార్థం, హిందూ సనాతన ధర్మాన్ని మరింతగా ప్రజల్లో వ్యాప్తి చేసేందుకు ధర్మ ప్రచార వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్మ ప్రచార వారోత్సవాలు ఈ నెల 25వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నాగేంద్ర, నరసింహులు, పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.



### సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

# జగన్ మళ్లీ సీఎం కావాలి

### ఎంపీపీ నరసింహులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఓ స్వర్ణయుగమని ప్రస్తుతము ఉన్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఉరవకొండ ఎంపీపీ నరసింహులు అన్నారు. బుధవారం ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామంలో సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన, ఖర్చు చేసిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు జగన్ పథకాలను అమలుకు ఉత్సాహం చూపుతున్నాయని తెలిపారు. గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏయే సచివాలయం పరిధిలో ఎంత మందికి ఏ మేరకు లబ్ధి చేకూర్చామో తెలియజేసే విధంగా బోర్డులు ఏర్పాటు చేసి చూపుతున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా చేకూర్చిన మేలు, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. జగనన్న ఇచ్చిన హామీలు ఏవిధంగా అమలు చేసి చూపించారో ప్రజలకు తెలియజేసారు. ఒక్క సచివాలయం పరిధిలోనే ప్రజలకు దాదాపు రూ.14.22 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని చెప్పారు. ఇప్పుడు కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగలంటే జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే జరుగుతాయన్నారు. అనంతరం రాష్ట్రానికి జగనే ఎందుకు అవసరమో తెలిపే బుక్లెట్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజనాథ్, పార్టీ మండల కన్వీనర్ సుంకన్న, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, పట్టణ కన్వీనర్ ఏసి ఎర్రి స్వామి, మండల సమన్వయ కన్వీనర్ ఓబన్న, స్థానిక నాయకులు నాగప్ప, పార్టీ నాయకులు ధనంజయ మరియు అధికారులు, సచివాలయ సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### కుల గణన సర్వే పక్కాగా

# నిర్వహించాలి

### - ఎంపీడీవో రఘు రామారావు



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు కుల గణనపై ఎంపీడీవో రఘురామారావు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా చేయాలని రాష్ట్రంలోని ఆయా కులాలు ఆర్థిక స్థితిగతులను గుర్తించి వారికి మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి కుల గణన చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 27 నుండి డిసెంబర్ 10 వరకు చేపట్టనున్న కుల గణనపై సచివాలయ సిబ్బంది వాలంటీర్లు సమన్వయంతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సేకరించిన కుల గణన సమాచారాన్ని ప్రత్యేక మొబైల్ యాప్ నందు పొందు పరచాలన్నారు ఆయా కులాలు ఉప కులాలు వారి జీవనాధారం ఆర్థిక పరిస్థితి తదితర వివరాలన్నింటినీ ప్రత్యేక యాప్ నందు నమోదు చేయాలన్నారు ఆయా ఇల్లు వివరాలన్నింటినీ యాప్లో నమోదు చేసుకున్న తర్వాత ఇంటి యజమానితో వేలిముద్ర వేయించుకోవాలన్నారు. మండలంలో ఏ ఏ కులాలకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి చేరుతున్నాయో వివరాలు పక్కాగా నమోదు చేయాలని కుల గణనతో ప్రభుత్వం పేదలకు ఏమి చేయాలో అనే విషయాలు సులభంగా గుర్తించేందుకు కుల గణన ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### ఎమ్మార్పీఎస్ , దళిత మోర్చా ఆధ్వర్యంలో బైకు ర్యాలీ - కేబి మధు మాదిగ



శెట్టూరు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని రచించిన డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి ప్రపంచ దేశాలు గుర్తించినది. ఆ రాజ్యాంగం అమలు పరిచిన దినంగా అసమానతలు లేకుండా రచించిన రాజ్యాంగాన్ని అబాసుపాలు చేయకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా బీజేపీ పార్టీ దీనదాయల్ ఆలోచనలను అమలు పరచి అట్టడుగున ఉన్న ప్రతి పేద వారికి ప్రభుత్వ ఫలాలు అదించాలని ఏ విధంగా ప్రభుత్వాలు ముందుకెళ్లాలని కోరుతూ బుధవారం కార్యక్రమానికి బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్ అధ్యక్షతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానద్, యం.ఆర్.పి.యస్, యం.యస్.పి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు సామ్రాట్ కేబి మధు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని టవర్ క్లాక్ నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా డా. బాబు జగజ్జీవన్‌రామ్, డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మిస్సమ్మ కాలనీలోని, బాల ఆంజనేయులు స్వామి గుడిలో భారతదేశ ప్రధాని నరేద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నవయుగ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ గత 30సంవత్సరాలుగా వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్నా, పెండింగ్లో ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణను పార్లమెంటు సమావేశాల్లో పూర్తి చేస్తామని నవంబర్ 11న హైదరాబాద్ లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా పాల్గొని మాదిగలకు మాట ఇచ్చినందున అదేవిధంగా 18న జాతీయ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతాం అని ఇకనుంచి మీరు డ్రస్ కోడ్ కాకుండా రంగు రంగుల డ్రస్సులు ధరించండి, వర్గీకరణ విషయంలో అపోహాలు వద్దు అని మాట ఇచ్చినందున అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో బిజెపి మోర్చా అదే విధంగా ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ సంయుక్తంగా టవర్ క్లాక్ దగ్గర నుంచి బాబుజగ్జీవన్ రావ్ మరియు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల లేసి ఆ తర్వాత మిస్సమ్మ కాలనీలో ఉన్న ఆంజనేయస్వామి టెంపుల్ నందు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభి షేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేబీ మధు, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసి దేవానంద్, కేబీ మధు ఉమ్మడి అనంతపురం జిల్లా, బిజెపి నాయకులు రత్నమయ్య, అనంతపురం బిజెపి మహిళా మోర్చా విజయలక్ష్మి, అనంతపురం బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్ వారి మిత్రబృందం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెసి శేఖర్ పార్లమెంట్ నాయకులు సూరి, జి జి హెచ్ కార్మికుల సంఘం అధ్యక్షులు రెడ్డప్ప, సీనియర్ నాయకులు గుడిసి రామాంజి, జిల్లా కార్యదర్శి చౌడప్ప, జి సి వెంకటేష్ తదితరులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కర్ణాటక రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరులో బ్యాంకర్ల, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, ఉమా మహదేవన్, కెనరా బ్యాంక్ ఎండీ, సీఈవో సత్యనారాయణ రాజు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు (ఎంపీలు),తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో జిల్లా సబ్ రిజిస్ట్రార్..

### రూ.10 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత





**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నంలోని జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. 10వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస నాయక్, డాక్యుమెంట్ రైటర్ శ్రీహరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు వివరాలకు సంబంధించి ఏసీబీ డి.ఎస్.పి వెంకటాద్రి మాట్లాడుతూ ఇద్దరు అన్నదమ్ములు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని పార్టిషన్ చేసుకునే విషయంలో గతంలో 30 వేల రూపాయలు తీసుకున్న సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస నాయక్ మరో 20 వేల రూపాయలు చెల్లించాలని డాక్యుమెంట్ రైటర్ శ్రీహరి ద్వారా ఈనెల 16వ తేదీ నుంచి బాధితులపై ఒత్తిడి తీసుకొస్తుండడంతో బాధితులు ఏసీబీ అధికారులు ఆశ్రయించినట్లు తెలియజేశారు. ఈ క్రమంలో బాధితుల నుంచి 10 వేల రూపాయల నగదు డాక్యుమెంట్ రైటర్ శ్రీహరి తీసుకొని సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస నాయక్ కు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించి వారి మధ్య జరిగిన సంభాషణ ఇతర అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయని ఆయన తెలియజేశారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

### పేదవాడి అభ్యున్నతే లక్ష్యంగా పాలన

### మరోసారి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి

### మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం ఒక్క సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విశ్వ అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగుతోందని ఇది ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల కష్టాలన్నీ తీరేలా మంచి పరిపాలన అందిస్తున్న సీఎం జగన్ ను మరోసారి గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొనకొండ్ల నాయకులు దాసరి గోవిందు, బోయ గోవిందు, సంజప్ప, చైతన్య, లింగరాజు, రంగనాథ్ యాదవ్, శివ, కిష్టప్ప, ఎంపీపీ రమావత్ దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, మండల అధ్యక్షుడు సోమసేకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సుధీర్ రెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మండల నాయకులు వైద్యనాథ్ రెడ్డి, ఉస్మాన్, ఎంఎల్ఓ తేజేశ్వర్ రెడ్డి, ఖాజాపిరా, సామా నాయక్, ప్యాపిలి కిష్టప్ప, రమేష్, అర్జున్, చంద్రా నాయక్, కడమలకుంట సురేష్, రామంజి, రాకెట్ల బాబు, తహశీల్దార్ అనిల్ కుమార్, ఈఓఆర్డీ సదాశివ, సెక్రటరీ శ్రీధర్ రావు, ఏవో మధుకర్, హౌసింగ్ చెన్నారెడ్డి, ఐకెపి గుణశ్యాం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా.. నీ సేవకు సలాం

### కేవలం పది రూపాయలకే కడుపునిండా భోజనం పెడుతున్న డాక్టర్ పత్తి హిమబిందు

### బిందు అమ్మ భోజన పథకానికి నేటితో 600రోజులు పూర్తి

### దాదాపు 75 వేల మందికి పైగా ఆకలి తీర్చిన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**

ఒక వ్యక్తికి వస్తువులు అయినా డబ్బులు అయినా ఎంత ఇచ్చినా ఇంకా కావాలనిపిస్తుంది. అదే అన్నము పెడితే కడుపు నిండితే చాలు మనసుకు సంతృప్తిస్తుంది. ఇక వారి నుంచి చాలు అనే మాట వస్తుంది. అందుకే అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అంటారు. అందుకే అలాంటి అన్నదానం నిత్యం నిర్వహిస్తూ ఎంతో మంది నిరుపేదల ఆకలి తీరుస్తూ అండగా నిలుస్తుంది ఆమె టిడిపి అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు. పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ అధినేత డాక్టర్ వెంకటేశు మరియు డాక్టర్ పత్తి ఈమబిందు హాస్పిటల్కు వచ్చేటువంటి రోగులకు మరియు వారికి తోడుగా ఉండే వ్యక్తులకు అంతేకాకుండా ఇతర గ్రామాల నుంచి వచ్చేటువంటి నిరుపేదలకు చెందిన బయటి వ్యక్తులకు కూడా వచ్చి తినేందుకు వీలుగా కేవలం పది రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టే బిందు అమ్మ భోజన పథకాన్ని 2-4- 2022వ తేదీ ఉగాది నాడు ఘనంగా ప్రారంభించారు. అప్పటి నుండి క్రమం తప్పకుండా నిత్యం వందల మందికి అన్నదానం చేస్తూ నేటికీ 600రోజుల పూర్తి చేసుకొని దాదాపు 75 వేల మందికి పైగా నిరుపేదలకు భోజనం అందించినట్లు డాక్టర్ పత్తి హిమబిందు తెలిపారు. దాంతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా అన్నదానం కార్యక్రమం జరిపారు.





## అరాచక పాలనకు ఇక మిగిలింది నాలుగు నెలలే!

### కనీసం ఇప్పుడైనా ప్రజలకు మంచి చేయండి

### టీడీపీ-జనసేన ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

### భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

అరాచక పాలనకు ఇక మిగిలింది ఇక నాలుగు నెలలేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం, పాపంపేట, ఓ.వి.ఆర్ కాలనీల పరిధిలో 3వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ శ్రేణులతో కలిపి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో కరపత్రాల్ని అందజేస్తూ ముందుకెళ్లారు. మ్యానిఫెస్టోలో పథకాలను ప్రతి ఒ?క్కరికీ వివరిస్తూ.. ఏ ఇంట ఎంత లబ్ధి చేకూరుతుందనేది వివరించారు. తాము చెప్పిన ప్రతి ఒ?క్క హామీని నెరవేస్తామని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా చెప్పేదొకటి చేసేదొకటి ఉండదన్నారు. అనంతపురం రూరల్ మండలం విద్యారణ్య నగర్ కు చెందిన బీజేపీ నాయకురాలు రంగమ్మ అలియాస్ చిన్నీ తన మద్దతుదారులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమె మద్దతుదారులైన సురేష్, నవీన్, చిరంజీవి కూడా టీడీపీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ విధానాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న సైకో పాలనను వ్యతిరేకించి... టిడిపిలోకి చేరారని రంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పై ప్రజలతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా ఆకర్షితులవుతున్నారన్నారు. వచ్చేనెల నుంచి చంద్రబాబు రంగంలోకి దిగుతారని.. అప్పుడు పార్టీకి మరింత బలం వస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. కనీసం ఉన్న ఈనాలుగు నెలలైనా ప్రజలకు మంచి చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అతని సోదరుల దౌర్జన్యాలకు గురైన ప్రతి ఒ?క్కరికీ తాము అండగా ఉంటామన్నారు. వారి వలన జరిగిన నష్టానికి ఖచ్చితంగా మూల్యం చెల్లించేందుకు వైసీపీ నేతలే సిద్ధంగా ఉండాలన్నారు.

## నకిలీ ఉత్పత్తుల పై విజిలెన్స్ అధికారుల దాడులు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురము విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారులు హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ కి చెందిన అన్వేష ఐపీఆర్ సర్వీసెస్ అధీకృత వ్యక్తులతో కలసి అనంతపురము, తాడిపత్రి మరియు ధర్మవరం పట్టణములలోని వివిధ నిత్యావసరాల హోల్ సేల్ మరియు రిటైల్ దుకాణాలలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. తనిఖీలలో భాగముగా హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ కంపనీ కు చెందిన ప్రొడక్ట్స్ కు నకిలీ ఉత్పత్తులను అనగా అవి బ్రూ, సర్ఫ్ ఎక్సెల్, రిన్ యంటిబాక్, త్రీ రోసేస్ టీ పొడి తదితర ప్రొడక్ట్స్ ను కనుగొనడం జరిగినది. 1) అనంతపురము పట్టణంలో :-1) వీవిఆర్ ట్రేడర్స్,2) శ్రీ రాఘవేంద్ర జనరల్ స్టోర్స్ 2) తాడిపత్రి పట్టణంలో : 1) శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్, 2) వీ ఆర్ . జనరల్ స్టోర్స్ 3) ధర్మవరం పట్టణంలో : 1) రామిశెట్టి జనరల్ స్టోర్స్, 2) క్రిష్ణ జనరల్ స్టోర్స్ పై హోల్ సేల్ మరియు రిటైల్ దుకాణాలలో రూ.91,575/- విలువ కలిగిన నకిలీ ఉత్పత్తులను సీజ్ చేయడమయినది. సంబంధిత షాపు యజమానులపై కాపీ రైట్ యాక్ట్-1957 ప్రకారం చట్టపరమయిన చర్యల నిమిత్తం సంబంధిత పోలీసు స్టేషను నందు అప్పగించదమయినది. మరియు నకిలీ ఉత్పత్తులను సరఫరా చేసిన, అమ్మినవారిపై తగు చట్టపరమయిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడమైనది. సిఐ సాయి ప్రసాద్బీ ఎం. రామారావుబీ డి ఈ ఈ ఎస్.యోగేష్ బాబుబీ: ఎల్. రవీంద్రనాథ్, కుల్లాయి రెడ్డిబీ విజయలక్ష్మిబీ జే. వాసు ప్రకాష్ మరియు సిబ్బంది హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ వారి సిబ్బంది



## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి..

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :



నగర శివారులోని చిన్మయ నగర్ కు చెందిన లక్ష్మీ (50) అనే మహిళ బుధవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. ఇంటి వద్ద విద్యుత్ మోటార్ వేస్తుండగా విద్యుత్ షాక్ కు గురైంది. షాక్ తో ఒక్కసారిగా కింద పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆరవ రోడ్డు సమీపంలో ఉన్న అపార్ట్మెంట్‌లో విద్యుత్ షాక్ తగిలి వాచ్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న శింగనమల మండలం సోధనపల్లి గ్రామానికి చెందిన ఓబులేసు(45) అనే వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం అపార్ట్మెంట్ లో విద్యుత్ మోటార్ చెడిపోవడం తో దానికి పరిశీలించేందుకు అతను వెళ్ళాడు. దీంతో అందులో విద్యుత్ ప్రసరించడం తో ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గ్రామం లో పనులు లేకపోవడం తో రెండు నెలల క్రితం తన భార్య తో కలిసి అనంత కు చేరుకున్నారు. నెల గడిచెలోపే విద్యుత్ షాక్ తో మృతి చెందడం తో వారి కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగి పోయింది. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నవితరణ

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :



కుందుర్పి మండలం మల్లికార్జున, కవిత దంపతుల కుమార్తె ఆద్య పుట్టినరోజు సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాయదుర్గం పట్టణం లోనే శ్రీరామకృష్ణ వృద్ధాశ్రమం మరియు మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నవి తరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. అనంతరం రాయదుర్గం అనూష మాట్లాడుతూ శుభదినాలను మన ఇళ్లల్లో చేసుకోవడం కంటే ఇలాంటి ఆశ్రమాలలో జరుపుకోవడం వలన చాలా సంతోషంగా ఉంటుంది.అలాగే మీ సహకారంతో సేవలు అందించడానికి మేము ఎప్పుడు కూడా సిద్దంగా ఉంటాం, మునుముందు ఇంకా ఎన్నో మహోన్నతమైన కార్యక్రమాలకి శ్రీకారం చుట్టబోతున్నాం మీరు కూడా సేవా చేయాలి అనుకుంటే మాతో కలవండి ఈకార్యక్రమంలో అనూష,మల్లికార్జున , గోపాల్, అంజి,కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ అండర్ 14 సత్తా చాటిన ధర్మవరం విద్యార్థులు

### – అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులు అన్నమయ్య జిల్లా అంగళ్లు లో జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాస్కెట్బాల్ అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటారు.అనంతపురం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన ధర్మవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్తీక్ నాయక్ , రవితేజ తమ ప్రతిభతో జిల్లా జట్టు ద్వితీయ స్థానం నిలవడంలో కీలకంగా వ్యవహరించారని ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర క్రీడాకారులను ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా వివిధ రాణించి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు కోరారు. క్రీడా పోటీల్లో రాణించే విద్యార్థులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హిందీ పండిట్ వేణుగోపాల్, రఫిక్ ,తులసి కుమారి ,హేమలత, శ్రీనివాసులు, లలితమ్మ, ప్రసాద్ బాబు ,రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు తదితర ఉపాధ్యాయ బృందం అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా.?

- టిడిపి ప్రభుత్వ హయాంలోనే రోడ్ల మంజూరు...
- దొంగ ఎవరో.. దొర ఎవరో త్వరలోనే తేలిపోతుంది..
- రెడ్డి సామాజికవర్గాన్ని మోసాన్ని చేసిన ఘనత ఎమ్మెల్యేదే
- కదిరి తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్..

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునని, చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేకు సవాల్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధిపై ఎమ్మెల్యే అనేక విధాలుగా మోసాలు, అబద్దాలు చెప్పడంతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలను, ప్రజలను మోసం చేయాలన్న ఆలోచనలతో పదేపదే అభివృద్ధి పేరుతో నాటకం ఆడుతున్నట్లు ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు ఉందా? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో మంజూరైన పనులు చేపట్టారని, మీ ప్రభుత్వంలో ఒక్క పని అయినా మాజూరైందా? అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. సీఎం, ఆ పార్టీ నాయకులు అబద్దాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. విభజన చట్టంలో భాగంగా తెదేపా హయాంలో నాటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఉన్న నారాలోకేష్ చొరవతో మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్న సంకల్పంతో 4,234కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. 2019 మార్చిలో ప్రొసిడెంగ్ కాపీలు వచ్చాయని, నియోజకవర్గంలో రూ. 90.40కోట్లు రోడ్ల కోసం మంజూరు చేయడం జరిగిందని, 56 పనులకు నిధులు కేటాయించారని తెలిపారు. ప్రజా ప్రతినిధికి ధైర్యం ఉంటే అడ్డగోలుగా మాట్లాడడం కాదు.. బహిరంగ చర్చకు సిద్ధమా ? అంటూ ప్రశ్నించారు. ఎన్నికలలో గెలుపొందగానే అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్లను బెదిరిం చి ఆ పనులను చేసుకొన్నా వని, కంకర మిషన్ ఎక్కడ ఉండి వచ్చిందో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. కంకర మిషన్ కోసం పట్ర కులస్తులను బెదిరించి పక్కనున్న భూమిని లాక్కొన్నారని ఆరోపించారు. ఇంకా వంద రోజులు సమయం ఉందని, మేము తీసుకొన్న చర్యలకు దొంగ ఎవరో..దొర ఎవరో తేలిపోతుందన్నారు. మా ప్రభుత్వ హయాంలో చేసిన వాటిని గురించి ప్రజలకు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కులం, మతం పేరుతో అవసరాలు తీర్చుకొని, రాజకీయాలు చేసి డబ్బులు సంపాదించుకోవడానికి అబద్దాలు చెబుతున్న నాయకులెవరు, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను మోసం చేయడానికి మరో అవకాశం ఇవ్వాలన్న ఆలోచనలో ఎవరున్నారో తేలతెల్లమవుతుందన్నారు. త్వరలోనే ఎవరి హయాంలో అభివృద్ధి జరి గిందో ప్రజలకు వద్దకు వెళ్లి వివరి స్తామన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం రావాలని కోరుకోవడం తప్పు కాదని, ఇలాంటి మోస కారికి అవకాశం ఇవ్వ డం తప్పుని, రెడ్డి సామాజికవర్గాన్ని మోసం చేయడమే కాదు.. నియోజకవర్గ ప్రజలను, వైసీపీని మోసం చేశాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎంత మేరకు నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టారో చెప్పగలవా? అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



గాండ్లపెంట, మేజర్ న్యూస్:
మండలంలోని చామలగొంది పంచా యతీ వాలంటీర్ వాల్మీకి మేకల శివ ప్రసాద్ 13 క్లస్టర్ నందు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అను కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఆర్బికే చైర్మన్ వై.వి.శంకర్ నాయుడు పాల్గొని గ్రామం లోని ప్రతి ఇంటికి తిరుగు తూ గ్రామస్తులకు మా నమ్మకం నువ్వే జగన్ అనే బుక్ లెట్ ను అందజేశారు. ప్రజలకు గత ప్రభుత్వాలు చేసి నవి, ప్రస్తుత ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా నెరవేర్చిన హామీలను వివరిస్తూ, గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభు త్వానికి మధ్య ఉన్న వ్యత్యాసం ను గమనిం చి వైస్సార్సీపీ ప్రభు త్వానికి మరొక అవకా శం ఇచ్చి, నిండు మనసుతో దీవించా లని ప్రజలను వైఎస్సా ర్సీపీ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్ర మంలో గృహ సారథిలు యం.శ్రీ నివాసులు, శ్రీనివా సులు, సీనియర్ వైస్సా ర్సీపీ నాయకులు డి.సోమశేఖర్,ఏ.ప్రసాద్, యం.వెంకట రమణ,పి.సూర్య శేఖర్ నాయుడు ,డి.తిమ్మయ్య ,యం. రామాం జులు, శ్రీహరి,శంకర్ పాల్గొ న్నారు.

## వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని పంతుల చెరువు సచివాలయం యందు గురువారం (నేడు) సాయంత్రం ఐదుగం టలకు వై.ఎపి.నీడ్స్ జగన్ సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణల కార్యక్రమం జరుగు తుందని ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, కన్వీనర్ హైదరవలి, సర్పంచ్ స్వర్ణలత లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి హాజరవుతారన్నారు. ప్రజాప్ర తినిధులు, వైయస్సా ర్సీపి శ్రేణులు, కార్యకర్తలు తరలిరావా లన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

అగళి మేజర్ న్యూస్



:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో అగళి హై స్కూల్ విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టిబి వ్యాధిపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది గీత మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది,హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి,హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి ఎలా రక్షించవచ్చు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదరాజులు, ఎంఎల్ హెచ్ పి శిరీష, ఏఎన్ఎం కవిత, ఫోర్డ్ సిబ్బంది జయమ్మ, నాగమణి, గీత, గంగమ్మ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ

### – రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యం –జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యమంటూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. నియోజవర్గంలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలోని వరదాయపల్లి గ్రామంలో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు, జెసి అభిమానులు పాల్గొన్నారు.



# గ్రామాల్ని పచ్చని ప్రాంతంగా మార్చాలన్నదే టిడిపి ధ్యేయం

**-నేడు నిడుగల్లులో ఇంటింటా మొక్కలు పంపిణీ**
**-హాజరవుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు**



**ధర్మవరం మేజర్ న్యూస్** ప్యాక్షన్ ప్రాంతాన్ని.. పచ్చని ప్రాంతంగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు... గురువారం ఉదయం 10.00 గంటల నుంచి తాడిమర్రి మండలం, నిడిగల్లు గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమ కుటుంబానికి అత్యంత సన్నిహితులు శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు పరిటాల సునీత కాలవ శ్రీనివాసులు సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తదితరులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం 9.00 గంటలకు, యాత్రాయపల్లి నుంచి నిడిగల్లు గ్రామానికి ( 14. కిమీ ) బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున టిడిపి శ్రేణులు తరలివస్తున్నట్లు ఆయన తెలిపారు. రాయపల్లి వద్ద ఉదయం 9 గంటలకు అల్పాహార విందు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంతో మంచి ఆశయంతో ఏర్పాటు చేసిన ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఉచిత న్యాయ సేవా సదస్సు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ గ్రామంలో దుర్గాశక్తి సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మమ్మ అధ్వర్యంలో బుధవారం ఉచిత న్యాయ సేవా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాల్య వివాహలు, మహిళా నిర్ణయాధికారం గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సోసైటీ యొక్క పాలకవర్గం, సిబ్బంది కుటుంబంలో మహిళ యొక్క విలువ, బాల్యవివాహలు గురించి నాటిక రూపంలో ప్రదర్శన చేయడం జరిగింది. సొసైటి ప్రధాన కార్యనిర్వహణ అధికారి కవిత, మహిళలు ఏ విధంగా హింసకు గురవుతున్నారనే విషయాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహాశక్తి సిఇఓ రమీజ, ప్రోగ్రాం మేనేజర్ సుకన్య, ప్రోగ్రాం అసోసియేట్ గౌరి, మహాశక్తి, దుర్గాశక్తి, పాలకవర్గం పాల్గోనడం జరిగింది.

# నేమకల్లు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**బొమ్మనహల్, మేజర్ న్యూస్** : బొమ్మనహాల్ మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారిని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి దర్శించుకున్నారు. బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు, శ్రీ ఆంజనేయ స్వామి స్వామివారి చిత్రపటంను జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పి హేమంత్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ గోవర్ధన్, పిఆర్ ఏఈ ధనుంజయ్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ చిక్కన్న, వైస్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా వైద్య శాఖ అధికారి సుజాత**



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** ఆర్ఎంపీ డాక్టర్లు నిబంధనలు ఉల్లంఘించి రోగులకు పరీక్షలు నిర్వహిస్తే కఠినచట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి సుజాత హెచ్చరికలు జారీ చేశారు. ఆమె బుధవారం డి. హిరేహాల్ మండల కేంద్రంలోని పీ హెచ్ సి వైద్యులు శ్రవణ్ కుమార్, నజమీన్ లతో కలిసి ఆర్ఎంపి వైద్యుల నిర్వహణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆర్ఎంపీలు రోగులకు ప్రథమ చికిత్సకు సంబంధించిన పారాసిటమల్ లాంటి మందులు పంపిణీ చేసి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని పంపాలని అనారోగ్యంతో మీ వద్దకు వచ్చిన చిన్నారులకు వైద్యం చేయకూడదని ఆమె ఆదేశాలు జారీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో వైద్యం కోసం ఆర్ఎంపీల వద్దకు వచ్చే రోగులకు సూచనలిచ్చి సమీపంలోని ప్రత్యేక వైద్య నిపుణులకు వద్దకు పంపాలని అలా కాకుండా మీరే వైద్య పరీక్షలు నిర్వహిస్తే అటన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ క్రమంలోనే మండల కేంద్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేసి విక్రయిస్తున్న మందులను పరిశీలించి షాపుల యజమానులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామాలు, పీహెచ్సీ పరిధిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి ప్రసవాలు, తల్లి-బిడ్డ సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు. కర్ణాటక సరిహద్దును ఉన్నందున డి. హిరేహాళ్ మండల పరిధిలో బాల్యవివాహాలు అధికంగా జరుగుతాయని అలాంటి సమయంలో సమాచారం తెలుసుకుని వైద్య సిబ్బంది అప్రమత్తమై బాల్యవివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసి చేపట్టాలని ఆమె సిబ్బందికి సూచించారు. వైద్యం కోసం వచ్చిన రోగుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షలు నిర్వహించి వారి రోగానికి తగిన మందులు మాత్రలు అందించాలని ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మెల్యే హెచ్ పీ లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పి ఎస్ సి లోని ఓపి విభాగం, లేబర్ విభాగం, రక్త తదితర పరీక్షల విభాగం, మందుల పంపిణీ విభాగం లను తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో రాజశేఖర్, సూపర్వైజర్ జి శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మె ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

# నేడు లిప్ ప్రోగ్రాం శిక్షణ

**-మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు**



**రామగిరి మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులందరికీ సంబంధిత సబ్జెక్టుల వారిగా లిప్ ప్రోగ్రాం శిక్షణను ఇవ్వడం జరుగుతోందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం మ్యాథ్స్- జడ్.పి. హెచ్ఎస్ సికేపల్లి, సైన్స్- జడ్పీహెచ్ఎస్ కుంటిమద్ది, సోషల్ -ఏపీ మోడల్ స్కూల్ సికె పల్లి పాఠశాలలో నిర్వహిస్తున్నామని, ఈ లిప్ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమం 23 మరియు 24 తేదీలు జరుగుతుందని, కావున సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు. అలాగే బుధవారం రామగిరి మండలంలోని గంతి మర్రి, పెనుగోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశామని ఆయన తెలిపారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి



**రామగిరి మేజర్ న్యూస్:** కార్తీకమాసం సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం హంపాపురం సమీపంలో వెలసిన మౌనగిరి శ్రీ ఆంజనేయస్వామిని బుధవారం మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబ సభ్యులు మరియు మండల తెదేపా నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి విశిష్టతను తెలుసుకొని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# చలో విజయవాడ కరపత్రాలు విడుదల



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణ అంబేద్కర్ సర్కిల్ నందు వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన చలో విజయవాడ కరపత్రాలను ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేష్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాయలసీమ జిల్లాల కార్యదర్శి ఎడవల్లి వెంకటేశ్, జిల్లా అధ్యక్షులు రామాంజినప్ప, తిప్పయ్య, మంద ఆదిశేషు, విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నరసింహులు, సోమందేపల్లి, రామాంజనేయులు , గోవిందప్ప, హరి, గౌతమ్, ప్రసాద్, శ్రీనివాసులు, వేట్టి గంగాధర్, నరసింహమూర్తి, తదితర నాయకులు పాల్గొనడం జరిగినది.

# వీర వనిత ఓబవ్వ జయంతి ఉత్సవాలకు తరలిరండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో మడకశిర పట్టణంలో జరిగే విజయనగర సామ్రాజ్యం – చిత్రదుర్గం సమస్థాపన రాజైన వీర మదకరి నాయకుల రాజ్యాన్ని కాపాడిన వీర వనిత ఓబవ్వా జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ న్యాయమూర్తి మరియు ప్రముఖ హైకోర్టు న్యాయవాది, జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ విచ్చేయుచున్నారు. పెనుగొండ పట్టణానికి విచ్చేసి పెనుగొండలో 8గంటలకు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి మడకశిరకు బయలుదేరుతారు. కావున జడ శ్రావణ్ కుమార్ అభిమానులు మరియు ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనార్టీ దళిత సంఘాలు దళిత సంఘాల నాయకులు. విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, పెనుగొండ నియోజకవర్గ ప్రజలు అందరూ ఇందులో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిజై భీమ్రావు భారత్ పార్టీ జిల్లా కో కన్వీనర్ ఊటుకూరు నాగరాజు, నాయకులు కోరారు.

# నేడు ఆర్కెపియల్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సాయి నగర్ నివాసులైన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి నిర్వహిస్తున్న ఆర్కేపీఎల్ టోర్నమెంట్ గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని అందుకోసం క్రీడా అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు. మోదటి మ్యాచ్లో తలబడతున్న పియస్ కే గణేష్ టీం, వర్సెస్ దుర్గా ఎలెవెన్స్ చెన్నారెడ్డి టీం తలపడుతున్నాయని, ప్రారంభోత్సవానికి అందరికీ ఇదే మా ఆహ్వానం అని ఆయన తెలిపారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకస్మిక తనిఖీ



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** శాఖా గ్రంథాలయమును బుధవారం ఉదయం గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయనికి సంబందించిన పలు రికార్డులు పరిశీలించి, గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయవలసింది గా తెలియజేసారు. అనంతరం గ్రంథాలయం యొక్క పనితీరును, అందుబాటులో ఉన్న పుస్తకములను మొదలగు సౌకర్యాలను గ్రంథాలయనికి వచ్చిన పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి.కృష్ణయ్య, నాని స్వామి,పాఠకులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీకి ఎంపికైన విద్యార్థి జగన్ బాబు



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలం లోని అలుపనపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి జగన్ బాబు చిత్తూర్ లో జరిగిన ఎస్జిఎఫ్ ఎంపికలో బృందం తరుపున కోకో పోటిలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి అండర్ –14 కోకో పోటీకి ఎంపికైనట్లు పీడి తెలిపారు. ఎంపిక పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పీడి మంజన్న ఉపాధ్యాయులు వరప్రసాద్ క్రాంతి బాషా సంధ్యవాణి వెంకటేష్ రమణ గోవిందరాజు క్రిష్ణమూర్తి సోమశేఖర్ నాగరాజు తిప్పేస్వామి తదితరులు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు

## వైసీపీ నాయకులపై అసత్య ప్రచారాలు తగవు : ఎంపీపీ



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన బుక్కపట్నం మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బుక్కపట్నం లోని నాగ నందస్వామి ఆశ్రమం 342 జాతీయ రహదారి పక్కన గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 14 14 బుక్కపట్నం మండలం వైయస్ఆర్సీపీ నాయకులు కబ్జాకి కుట్ర చేస్తున్నారని ప్రముఖ దినపత్రికలో రావడం పూర్తిగా అవాస్తమని బాధాకరమని తమ పరువుకు భంగం కలిగించే బురద చల్లే చర్య అని ఈ ప్రభుత్వ భూమికి వైఎస్ఆర్సిపి నాయకులకి ఎటువంటి సంబంధం లేదని వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తరువాత మండల వ్యాప్తంగా ఎక్కడ ఇలాంటి చర్యలు జరగలేదని జరగనివ్వమన్నారు 1414 సర్వేనెంబర్ భూమి జానకంపల్లికి చెందిన కొందరు వ్యక్తులు శుభ్రం చేయించారని సదరు వ్యక్తులు టిడిపి పార్టీకి చెందినవారని ఈ విషయం బుక్కపట్నం వాసులకు తెలుసు అన్నారు ఎమ్మార్వో ఆర్డీవో లతో సమగ్ర విచారణ జరిపి ఆ భూమికి ఎవరు హక్కుదారులైతే వారికి చెందేలా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో నిజా నిజాలు తెలియకుండా అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు దుస్తులు పంపిణీ



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆటో , టాక్సీ డ్రైవర్లకు దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆటో, టాక్సీ డ్రైవర్లకు మాజీ మంత్రి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి తన సేవాస్ఫూర్తితో సత్య సాయి బాబా ఎన్నో సేవలు అందించారని, సత్యసాయి చూపిన బాటలో నడుస్తూ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను కులమత భేదాలు విడి ప్రతి ఒక్కరూ పండులాగా జరుపుకోవాలని పేర్కొన్నారు. తాను కూడా విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ స్వామి బాటలో నడుచుకుంటున్నానని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు.

## బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

కదిరి, మేజర్న్యూస్ :

భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చ అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం వద్ద నుండి మోడి దళిత బైక్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగించి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలోఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆనంద్, నాయకులు అశోక్, వేణుగోపాల్రెడ్డి, రవీంద్ర నాయుడు, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



# గొంతెండుతోంది..గొంతు తడపండి

### – నగర పంచాయతి కార్యాలయం గేటుకు అడ్డంగా ఖాళీ బిందేలతో నినదించిన నారీమణులు



**మడకశిర మేజర్ న్యూస్ :** గొంతెండుతొంది గొంతు తడపండి అంటూ నారీ మణులు కదం తొక్కారు. నగర పంచాయితీ పరిధిలోని 17వ వార్డు సమీపంలో వుంటున్న ఇందిరమ్మ కాలని వాసులు కాలనిలో నెలకొన్న సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించాలని కోరుతూ బుధవారం నగర పంచాయితి కార్యాలయం ప్రధాన గేటుకు అడ్డంగా ఖాళీ బిందెలతో బైటాయించి కాలని వాసులు ఆందోళన చేపట్టారు. అనాధి కాలంగా తాము నివాసముంటున్న ఇందిరమ్మ కాలనీలో సమస్యలు రాజ్యమేలు తున్నాయని ఆరోపించారు.ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని తెలిపారు . గొంతు కడుక్కోవాలంటే తాము పడుకున్న కష్టాలు అలవి కానివిగా ఉంటుందని భావోద్వేగంతో పేర్కొన్నారు .వీటికి తోడుమురుగు నీటి కాలువ సౌకర్యం లేక నివాసాల గృహం వద్ద నిలిచి దుర్గంధం వెదజల్లుతూ దోమల ఆవాస కేంద్రాలుగా మారాయని ఆరోపించారు .అంతేకాకుండా వీధి దీపాలు సైతం అర కొరగా ఉంటుండడంతో చీకటి పడితే చాలు పాముల బెడద వెంటాడుతోందని తెలియజేశారు. తమ బతుకులు మార్చండి అంటూ వేడుకుంటున్న ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప తమ గోడనాలకించి సమస్యను పరిష్కరించిన వారు కరువయ్యారని ఘాటుగా విమర్శలు గుప్పించారు. వీటితోపాటు రోడ్డు సౌకర్యం కూడా సక్రమంగా లేకపోవడంతో దాము నడవడానికి కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడు ఆలకించి సమస్యను పరిష్కరించే వరకు కదల బొమని అంటూ బీష్మించి కూర్చొని పాలకుల తీరును నిరసిస్తూ మాదాపూర్ రెండు గంటల పాటు నినాదాలతో హొరెత్తించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది పాలకులు ఆందోళన కార్యక్రమంలో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు శాంతించి వెనుదిరిగారు.

## నేడు ఇరిగేపల్లి గ్రామంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



**అగళి మేజర్ న్యూస్:** మండలపరిధిలోని ఇరిగేపల్లి గ్రామ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ఎంతిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్ర మం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమ వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కోఆప్షన్ సభ్యులు , కార్పొరేషన్ డైరెక్టర్లు, సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్లు, గ్రామ సచివాలయం కన్వీనర్స్, గృహ సారథులు,డీలర్స్,మిడ్ డే మీల్స్ వర్కర్లు, ఎండియు ఆపరేటర్లు, స్కూల్ కమిటీ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,మండల పరిధిలోని అన్ని సచివాలయం వాలంటీర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాల్య వివాహాలవల్ల అనర్ధాలు అధికం

### – సిడిపిఓ పద్మావతి

**అమరాపురం మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల వల్ల అనర్థాలు అధికంగా ఉంటాయని కావున అవగాహన ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుడిబండ ప్రాజెక్టు శిశు సంక్షేమ శాఖ అధికారినీ పద్మావతి పేర్కొన్నారు.మండల కేంద్రంలో కస్తూర్భ గాంధీ బాలికల విద్యాలయంలో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ అందరి భాధ్యత అనే కార్యక్రమం ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సిడిపిఓ పద్మావతి, మండల అభివృద్ధి అధికారి మునిస్వామి, మండల విద్యాధికారి వెంకట రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. గుడిబండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని పద్మావతి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను కాపాడవలసిన బాధ్యత అం దరిపైనా ఉందని తెలియజేశారు. ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్డిటి బాలల హక్కులను పరిరక్షించడం మనందరి లక్ష్యం కావాలని కోరుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠ శాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామ్మన్నారు.



## సత్యసాయి బాబా జయంతి వేడుకలకు బయలుదేరిన ఎమ్మెల్సీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో నిర్వహిస్తున్న సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా 150 కార్లు భారీ కాన్వాయ్ తో బాగేపల్లి టోల్ ప్లాజా వద్ద మహమ్మద్ ఇక్బాల్ వస్తున్న తరుణంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున అక్కడకు చేరుకొని ఘన స్వాగతం పలికారు.

## సత్య సాయి బాబా జయంతి వేడుకలకు తరలిన భక్తులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భగవాన్ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామా లలో సాయి భక్తులు బుధవారం పుట్టపర్తికి వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. సాయి భక్తి భజన మండలి సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సత్య సాయి సేవ కార్యక్ర మానికి వారం రోజులు ముందే తరలి వెళ్లడం జరిగింది. బాబా జన్మ దిన సందర్భంగా పుట్టపర్తిలో నిర్వహిం చే వివిధ సేవా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని, తమ ఇష్ట దైవమైన సాయిబాబా సేవల పాల్గొనడం తమకు ఎంతగానో అనుభూతి అదృష్టం సంకల్పించినట్లు అవుతుందని పలు వురు సాయి భక్తుల పేర్కొన్నారు. సత్య సాయి బాబా నడియా డిన పుణ్యక్షేత్రమైన పుట్టపర్తికి వివిధ దేశాల నుండి వివిధ రాష్ట్రాల నుండి తరలి వచ్చి బాబా పుణ్య క్షేత్రాన్ని దర్శించడం వారికి ఎంతగానో ప్రేమాభిమానం ఉన్నట్లు చేరుకుంటున్నారు. నల్లమాడ మండలంలో వివిధ గ్రామాలలో సాయి భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాలు తదితరులు నిర్వహించి సాయి బాబా పట్ల తమ అను భూతిని వ్యక్తం చేసు కోవడం జరిగింది. దీంతో సత్య సాయి బాబా జన్మదిన వేడుక లకు నల్లమాడ మండ లం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :**మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో 7వరోజు బుధవారం మండ లంలోని దిగువపల్లి గ్రామ అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పిం చినట్లు ఆలయ నిర్మా ణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు తెలి పారు. ముందుగా శ్రీ అయ్యప్పస్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం మధ్యా హ్నం భక్తులకు అన్న దానం సౌకర్యం కల్పిం చినట్లు తెలిపారు. అయితే 6వ రోజు మంగళవారం దాత ఆధార్ రాము ఆధ్వ ర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందిం చినట్లు తెలిపారు.




# మండల స్థాయిలోనే స్పందన గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 70అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో వచ్చిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాలలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా ఆయాశాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీలకు నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డిఎస్ఓ శోభారాణి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, డిఈఓ నాగరాజ్, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, ఎల్డిఎం సత్యరాజ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ రఫీ, కెఆర్పిసి తహసీల్దార్ మారుతి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఎస్కె యూనివర్సిటీలో వైఎస్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి.?

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఎస్ కె యూనివర్సిటీ లో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమిటో ప్రభుత్వం జవాబు చెప్పాలని సిపిఎం ప్రశ్నించింది. అన్ని భావాలకు, ఆలోచనలకు నిలయంగా వుండాల్సిన యూనివర్సిటీని వివాదాలకు కేంద్రంగా వి.సి మారుస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ విమర్శించారు. గతంలో యాగం చేయాలని ప్రయత్నించడం, ఇప్పుడు రాజశేఖరరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం ఏ ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. స్ఫూర్తి ప్రదాత లు గా ఉండే మేధావులు, జాతీయోద్యమ నాయకులు, సంఘసేవకుల విగ్రహాలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు, యూని వర్సిటీకి ప్రయోజనకరంగా ఉంటుంది. వందలాది అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నా, కొన్ని విభాగాల్లో ఒక్క విద్యార్థి చేరకపోయినా స్పందించని వైస్ ఛాన్సలర్ విద్యాయేతర కార్యక్రమాలకు అతిగా ప్రాధాన్యత ఇస్తున్నారు. యూనివర్సిటీ లో కనీస ప్రజాస్వామ్య పరిస్థితులు కూడా లేకుండా చేశారు. యూనివర్సిటీ సిబ్బంది తో, విద్యార్థుల తో చర్చించి యూనివర్సిటీ అభివృద్ధి కి కృషి చేయాల్సిన వి.సి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన ఎంపీ ఎంఎల్ఏ లు రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మాత్రం సిద్ధం కావడం సరికాదన్నారు. అన్నిటినీ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని జిల్లా ప్రజలు హర్షించరని గుర్తుంచుకోవాలని తెలిపారు.












# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి జయంతి వేడుకల
# దృశ్యమాలిక
























## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని , కొండకమర్ల పంచా యతీ నాయనా కోట తండా లో బుధవారం ఉపాధి పనులను ఎంపీడీవో వరలక్ష్మి పరిశీలించారు. పనులు నాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలన్నారు. ప్రతి పంచాయతీకి 500 మందికి తగ్గకుండా ఉపాధి హామీ, పనులను కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీ లకు ఏమైనా సమ స్యలు ఉన్నాయా ?అని ఎంపీడీవో అడిగి తెలుసుకు న్నారు. ఉపాధి హామీ కింద ఇల్లు నిర్మాణా లకు గాను 90 రోజు లపాటు మస్టర్ వేసి లబ్ధిదారులకు 24430 రూపాయలు , ఉపాధి హామీ కింద చెల్లిస్తామన్నారు. 2024 ఎ25 ఆర్థిక సంవత్సరం గాను రైతులకు ఉప యోగపడే పనులను గుర్తించాలని సాంకేతిక సహాయకులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సోమశేఖర్ రెడ్డి , సాంకేతి సహాయకులు రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఏపీ డి అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, క్షేత్ర సహాయకులు శంకర నాయక్, మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి దళితులపై దాడి చేసిన ఆ గ్రామ వైసిపి నాయకుల పై చర్యలు తీసుకోవాలని దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏడు గుర్రాల పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి మారెమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఊరేగింపులో భాగంగా ఎస్సీ కాలనీలో ఉన్న పెద్దమ్మ స్వామి గుడి వద్దకు రాగానే పెద్దమ్మ పూజారి రాము కోడి పిల్ల బలి విషయంలో మీరు బలి పిల్ల ఇచ్చిన తర్వాత టెంకాయ కొట్టుకోకుండా వెనక వెళ్తున్నారని అడిగినందుకు వైసీపీ నాయకులు బోయ బాసి మచ్చన్న, మారిన, భాషి హరి, తెలుగు రాజేష్, ఎర్ర రెడ్డప్ప, తదితరులు మాదిగ కులస్తులైన పూజారి రాము, సురేష్, ఓబులేష్, మల్లేష్ లపై రోడ్డుపై చెప్పులతో కొట్టుకుంటూ తన్నుకుంటూ కులం పేరుతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రామగిరి ఎస్ఐకి ఫిర్యాదు చేశామని, అక్కడ న్యాయం జరగకపోతే జిల్లా ఎస్పీ, న్యాయస్థానాలు వరకు కూడా వెళ్తామని ముత్యాలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీల పైన దాడులు పెరిగిపోతున్నాయని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణను అడ్డుకునేందుకు ఏఐఎస్ఎఫ్ నాయకులు యత్నం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వెళ్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు బుధవారం అక్రమ అరెస్టు చేసి ఇటుకుల పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుళాయిస్వామి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన తరుణంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం సరైనది కాదని మండిపడ్డారు. యూనివర్సిటీలో అక్రమ ఉద్యోగాలు పొంది వాళ్ళ ఉద్యోగాలు కాపాడుకోవడం కోసం ఈరోజు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైస్ ఛాన్సలర్ ముఖ్యమంత్రి దగ్గర ఎమ్మెల్యేల దగ్గర మెప్పు పొందడం కోసం యూనివర్సిటీ అభివృద్ధిని పక్కకి వదిలేసి యూనివర్సిటీలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉన్న శ్రద్ధ యూనివర్సిటీ అభివృద్ధి చేయడంలో యూనివర్సిటీకి విద్యార్థులు ఎలా చేరాలన్న దానిలో లేదని మండిపడ్డారు. యూనివర్సిటీలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థులకు ఆదర్శప్రాయుడుగా ఉన్న 23 ఏళ్ల భగత్ సింగ్ విగ్రహాన్ని యూనివర్సిటీలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఉమా మహేష్ నగర సహాయ కార్యదర్శి మంజు నాయకులు పవన్ హరికృష్ణ కార్తీక్ తదితరులు పాల్గొన్నారులి

## రైలు కిందపడి వృద్ధుడు మృతి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని తాటిచెర్ల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి బుధవారం ఉదయం వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమల దొడ్డి గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి (63) అనే వృద్ధుడు అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ మనస్థాపం చెంది జీవితంపై



విరక్తితో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాలు అభివృద్ధి జరగాలంటే బాబు సీఎం కావాలి

**శింగనమల మేజర్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలంనరసానాయుడు ఆదేశాల మేరకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వెస్ట్ నర్సాపురం పంచాయతీ గురుగుంట్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి ఆడబిడ్డనిధి 18నుంచి59 ఏళ్ళ వరకు నెలకు ఒకరూ.1500 కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి అందిస్తామని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారికి ఏడాదికి 15000 అందిస్తామని ఉచిత బస్సు ప్రయాణం మహిళల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధి ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించేందుకు ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తారు. దీపం పథకం లో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా యువగళం ప్రభుత్వ పరంగా ,ప్రైవేటుపరంగా స్వయం ఉపాధి ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత సుఖీభవ ఏడాదికి 20000 రైతులు కు అందించడం ఇంటింటికి తాగునీరు ప్రతి ఇంటికి ఉచిత కొళాయి



కనెక్షన్ ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా బీసీలకు రక్షణ చట్టం వెనుకబడిన వర్గాలు వెనకనే ఉండాలనే పెత్తందారి అహంకారానికి ఏనాడో అడ్డుకట్ట వేసింది తెలుగుదేశం. వచ్చే ఎన్నికల తర్వాత చంద్రబాబు అధికారంలోకి రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తారు. బీసీలకు ఎస్సీ ,ఎస్టీ తరహాలో ప్రత్యేకమైన చట్టం తీసుకొచ్చి వారికి అండగా నిలబడతాముని వారికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు పూర్ టు రిచ్ ప్రజలు ప్రభుత్వం ప్రైవేట్ పార్టనర్ షిప్ ఫార్ములా తో సంపద సృష్టించి పేదలను దనికులను చేయడమే చంద్రబాబు నాయుడు లక్ష్యం.కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాము. 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వివరించాము ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలి

**– కేజీబీవీ ఎస్ఓలకు సమగ్రశిక్ష ఏపీసీ జె.వరప్రసాద్ రావు ఆదేశం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
వచ్చే ఏడాది జరిగే ప్రధాన పరీక్షలలో కేజీబీవీ విద్యార్థులు టెన్త్, ఇంటర్ లలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని సమగ్ర శిక్ష ఏపిసి జే. వరప్రసాద్ రావు ఎస్ఓలకు సూచించారు. నగరంలోని సమగ్రశిక్ష కార్యాలయంలో బుధవారం జిల్లాలోని 31 మండలాల కేజీబీవీల ఎస్ ఓలతో ఏపీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ జె. వరప్రసాద్ రావు మాట్లాడుతూ కేజీబీవీలను ఏ లక్ష్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆదేశించారు. అందులో ఎస్ఓ ల పాత్ర చాలా కీలకమన్నారు. శింగనమల కేజీబీవీలో చాలా సమస్యలున్నాయని ఎస్పీడీ తనిఖీలో వెలుగులోకి వచ్చాయన్నారు. నేను ఇప్పటి వరకు తనిఖీ చేసిన కేజీబీవీల్లో మెనూ చార్టులు డైనింగ్ హాల్లో ఏర్పాటు చేశారని, వాటిని అందరికి కనిపించేలా బయట ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కేజీబీవీలో పనిచేస్తున్న అందరి ఉద్యోగుల వివరాలను కూడా చార్టులో భయట ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. హెల్త్ క్యాంపులు ఖచ్చితంగా నిర్వహించాలని, విద్యార్థులకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయానికి పంపించే వివరాలను ఎస్ఓ సంతకంతో పంపాలన్నారు. నాడు-నేడు, ఎస్ఎంఎఫ్ నిధులను ఏదానికి దానికే ఖర్చు చేసి బిల్లులు పంపించాలన్నారు. ఎస్ఓ లు నాడు-నేడు పనులపై బాగా అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ వారం లో ఆర్ఎఫ్ అమౌంట్ వస్తుందని, అందు వలన సంబంధిత పనులను త్వరగా పూర్తి చేసి బిల్లులను అప్లోడ్ చేయాలన్నారు. ఏ కేజీబీవీలోనైనా ఆర్వో ప్లాంటు పనిచేయక పోతే ఆన్లైన్లో కంప్లెంట్ రైజ్ చేయాలన్నారు. అన్ని చోట్ల ఖచ్చితంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచింగ్ ఉద్యోగులు అందరూ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వీడియోలను ఖచ్చితంగా చూసిఅమలు చేయాలన్నారు. నోట్ బుక్స్ కరెక్షన్ చేయించాల్సిన బాధ్యతఎస్ఓ లదేనన్నారు. మనం బాగా పనిచేస్తున్నామా? లేదా? అని మనకు మనమేఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. కేజీబీవీల్లో ఏమైనా సమస్యలున్నాయా? అని ఏపీసీ అడగగా....పెద్ద పప్పూరు కేజీబీవీలో సిసి కెమెరాలు లేవని, మిగిలిన అన్ని కేజీబీవీల్లో తాజాగా సొంత ఖర్చులతో పలు సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇందుకు సంబంధించిన బిల్లులు ఇంత వరకు రాలేదని, అలాగే పలు కేజీబీవీల్లో పలు సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని, ఐఎఫ్ పి ఫ్యానల్ కు స్ నెట్ సమస్య ఉందని, రెండు నెలల జీతాలు, డైట్ బిల్లులు రాలేదని, ఇంటర్ పరీక్షకు ఫీజు చెల్లించడానికి అమౌంట్ రాలేదని పలువురు ఎస్ఓ లు తెలియజేశారు.

ఈ సమస్యలను పరిష్కరిం చడానికి చర్యలు తీసుకుంటామని ఏపీసీ హామీ ఇచ్చారు. అంతకముందు ఏపీసీ కొత్తగా వచ్చిన సందర్భంగా ఆయనకు ఎస్ఓ లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో మహేశ్వరి, ఏపీవో నారాయణస్వామి, సిఎంవో గోపాలకృష్ణ, ఎస్ఓ లు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థినీలకు డీఈఓ అభినందన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా కర్నూలులో జరిగిన రగ్బీ అండర్ 17 బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిలిచింది. డిసెంబర్ లో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయిలో జరిగే పోటీలకు రాష్ట్ర జట్టులో జిల్లా విద్యార్థునిలు స్వరూప, మైత్రి, సాయి రూప, లిఖిత ఎంపికయ్యారు. విద్యార్థులను జిల్లా విద్యా శాఖ అధికారి వి. నాగరాజు , అనంతపురం డివైఈవో శ్రీనివాసరావు, గుత్తి డివై ఈవో శ్రీదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బి. సుగుణమ్మ , సత్యసాయి సెక్రెటరీ జి అంజన్న ,



కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది వేణు, చల్లా ఓబులేసు , కోటప్ప , శకుంతలమ్మ , పిడి సిరాజ్ , నారాయణ లు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను చిత్రహింసలు చేసిన పిపీని శిక్షించాలి

## – బీజేపీ మైనారిటీ మోర్చా డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



అనంతపురం నగరంలో రెవెన్యూ కాలనీకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వసంత లక్ష్మి, అతని భర్త రమేష్ వారి ఇంటిలో 13 సంవత్సరాలు కలిగిన ముస్లిం మైనర్ బాలికను పనిలో పెట్టుకొని చిత్రాహింసలు చేయడం తో ఆ బాలిక ఈ నెల 16 వ తేదీన వంటి నిండా గాయలతో అనంతపురం సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స కోసం అడ్మిట్ అవ్వడం జరిగినది, ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు బుధవారం ఉదయం మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇలియాజ్ ఆధ్వర్యంలో పరామర్శించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి , బాలిక తల్లికి మీకు ఎటువంటి సహాయం కావాలన్నా భారతీయ జనతా పార్టీ ముందుంటుందని వారికి తెలిపారు, ఇటువంటివి పునరావృత్తం కాకుండా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్నటువంటి చాలామంది మీద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవినేని లక్ష్మీదేవి, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లిక, అంజిబాబు, నాగరాజు, కొట్టం జయలక్ష్మి,బాబా ఫకృద్దీన్, బాబావలి, అర్షద్, మేహబూబ్, ఫారుక్, వెంకటేష్,చిన్న, లింగ, గౌడ్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షులుగా నియమితులైన పోతుల లక్ష్మీనరసిం హులు బుధవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్ చౌదరిని తెలుగుదేశం పార్టీ అనంతపురం నగర కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ అనంతపురం పార్లమెంటు పరిధిలో ఉన్న ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని తెలిపార. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయంకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవల మురళి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న, మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సైఫుద్దీన్, తెలుగు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్వప్న, అధికార ప్రతినిధి సంగా తేజస్విని,నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిఎన్టియుసి నగర అధ్యక్షులు పూల బాషా, మైనారిటీ నగర అధ్యక్షులు అజీజ్, జిల్లా నాయకులు జెఎం భాష, మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి రఫిక్ అహ్మద్, ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రాళ్ల రామాంజనేయులు, టైలర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ముత్యాలు, కుమార్ తదితరులు లక్ష్మీనరసింలకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెదేపా బహిరంగ సభను జయప్రదం చేయండి

తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండలం నిడిగల్లు వేదికగా తెదేపా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాము తెలిపారు ఈ కార్యక్రమానికి ఎంపి వింజరపు రామ్మోహన్ నాయుడు పరిటాల సునీతమ్మ పార్థసారథి పరిటాల శ్రీరామ్ తదితరులు వస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం ముక్యోద్దేశం ప్రజలు ఫ్యాక్షన్కు దూరంగా ఉంటూ చెట్లు నరికే విష సంస్కృతిని వదిలి ప్రశాంత జీవనం వైపు కొనసాగాలని ఆ ముఖ్య ఉద్దేశ్యంతోనే మండలంలో అన్ని పంచాయతీల్లోని గ్రామాలకు శ్రీ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిటాల శ్రీరామ్ ఇంటింటికి అల్లనేరేడు మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు కావున ప్రజలందరూ సుఖసంతోషాలతో పార్టీలకతీతంగా జీవించాలని వారు ఆకాంక్షించారు

# డీఈవోను కలిసిన డిప్యూటీ డిఈవోలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం, గుత్తి డిప్యూటీ డిఈవోలుగా అదనపు బాధ్యతలు చేపట్టనున్న శ్రీనివాసరావు, శ్రీదేవి లు బుధవారం డిఈ ఓ వి.నాగరాజును పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిఈ బి సెక్రెటరీ పురుషోత్తం బాబు ఉన్నారు.

# రొళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో చిరుత సంచారం.!

## – భయందోళనలో ప్రజలు

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం రాత్రి చిరుత సంచారం చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రామలింగప్ప తెలిపారు.రాత్రి హెడ్ కానిస్టేబుల్ విధుల్లో ఉండగా బయట కుక్కలు మోరగాయి. బయటకి వచ్చి చూసే సరికి చిరుత అటుగా వెళుతు కనబడింది. అది చూసిన కానిస్టేబుల్ కు భయం పుట్టుకొచ్చి పరుగులు తీసి స్టేషన్ గడియ వేసుకున్నారు. స్టేషన్ లో సీ సీ కెమెరా పనిచేయక పోవడంతో నిక్షిప్తం కాలేదు. చిరుత సంచరించిన విషయం తెలుసుకున్న రొళ్ల ప్రజలు, మహిళలు, చిన్నారులు రాత్రి వేళల్లో బయటికి రావడానికి భయందోళన చెందుతున్నారు.పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంబందిత ఫారెస్ట్ అధికారులు చిరుత జాడలను గుర్తించి పట్టుకోవడానికి చర్యలు తీసుకోవాలని రొళ్ల పరిసర ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

# బాధిత బాలికకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదు

## – అఖిలపక్ష సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



మైనార్టీ వర్గానికి చెందిన బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయలేని అసమర్ధ వైసిపి ప్రభుత్వం అని అఖిలపక్షం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం సిపిఐ పార్టీలతో పాటు పలు మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లి తండ్రి లేని మైనర్ బాలిక ను కార్మిక నిబంధనలకు విరుద్ధంగా పవిత్రమైన న్యాయమూర్తిలో ఉన్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులు పనిలో పెట్టుకోవడమే కాక పైశాచికంగా ఆ బాలికపై దాడికి తెగబడడం దుర్మార్గపు చర్య అన్నారు. చైల్డ్ రైట్స్ 2005, లేబర్ రైట్స్ 1989 ప్రకారం తక్షణమే ఏపీపీ దంపతులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వీరిపై బార్ కౌన్సిల్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. మైనర్ బాలికపై దాడికి తెగబడ్డ ఏపీపీ దంపతులను వెనకేసుకొస్తున్న ప్రభుత్వంపై సంఘటిత పోరుకు అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. మైనర్ అనాథ బాలికకు న్యాయం జరిగే వరకూ అఖిలపక్షం పోరాడుతుందని సమావేశంలో పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపాక ధనంజయ, కిరణ్ కుమార్, అవుకు విజయ్ కుమార్, సిపిఎం నాయకులు రామిరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, హుస్సేన్, ధరాజ్ భాష, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్, తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహులు, ముక్తార్, జె యం బాషా , టీడీపీ సిటీ మైనారిటీ ప్రెసిడెంట్ హజీజ్, ప్రజా సంఘ నాయకులు జాకీర్ హుస్సేన్, ఎంఐఎం యూత్ ఇంచార్జ్ మసూద్ వలి, ఆప్ యూత్ లీడర్ మసూద్ వలి, యాంటీ కరప్షన్ ఆఫ్ ప్రెసిడెంట్ మహమ్మద్ షఫి, హ్యూమన్ రైట్స్ మహిళా నాయకురాలు ముంతాజ్ బేగం, యాస్మిన్ భాను, సరస్వతి, జనసేన నాయకులు విజయ్ దేవరయల్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రొళ్ల, మేజర్ న్యూస్ :**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కన్వీనర్ నరసింహరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగన్ నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని దొడ్డేరి గ్రామ సచివాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు గత నాలుగున్నర ఏళ్ళలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన పై ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలు, రైతులు, మహిళల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. సచివాలయం పరిధిలోని సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలతో పొందిన లబ్దిపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై ఎమ్మెల్యే దిశనిర్దేశం చేశారు.అనంతరం వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి వైకాపా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి కృష్ణప్ప, గృహసారథులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

# వైఎస్సార్ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆందోళన

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఎస్.కె యూనివర్సిటీలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణను అడ్డుకునేందుకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం అడ్డుకునే ప్రయత్నం చేశారు.



పోలీసులతో వాగ్వాదం – నిరసనల మధ్యే వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైసీపీ నేతలు ఇలాంటి నిచమైన రాజకీయాలు మానుకోవాలని బుధవారం దేవాలయం లాంటి విశ్వవిద్యాలయాల్లో కేవలం వైయస్సార్ పార్టీ చెందిన కొంతమంది కార్యకర్తలుకు దాదాపు పది మందికి ఉద్యోగాలు ఏర్పాటు చేసి వారి చందాల ద్వారా లక్షల్లో వసూలు చేసి వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి విద్యాలయాల్లో కూడా రాజకీయాలు చేస్తున్న ఈ వైయస్సార్ ప్రభుత్వ నీచ సంస్కృతికి త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు అంతగా విగ్రహాలు ఏర్పాటు చేయాలి మేధావులు ఉన్నారు అలాంటి వారి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఈ ప్రభుత్వం మరిచి కేవలం విద్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పంతంతో స్థానిక ఎమ్మెల్యే కూడా వచ్చి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా దారుణం అన్నారు. ఇలాంటి సంస్కృతిని మానుకోవాలని వైయస్సార్ పార్టీ నాయకులకు తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ధనుంజయ నాయుడు, రాష్ట్ర నాయకుడు లక్ష్మీనరసింహ, కార్యదర్శి సురేష్ కుమార్ ,సురేష్ కుమార్, అధికార ప్రతినిధి జిల్లా కప్పల నరేష్, దినేష్ పునీత్ కుమార్ భరత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**రొళ్ల, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కన్వీనర్ నరసింహరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగన్ నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని దొడ్డేరి గ్రామ సచివాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు గత నాలుగున్నర ఏళ్ళలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన పై ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలు, రైతులు, మహిళల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. సచివాలయం పరిధిలోని సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలతో పొందిన లబ్దిపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై ఎమ్మెల్యే దిశనిర్దేశం చేశారు.అనంతరం వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి వైకాపా జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి కృష్ణప్ప,గృహసారథులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

